

రాజీవ్ గృహకల్పకు కేటాయించిన స్థలంలో క్రమబద్ధీకరణ నాటి.. ఫైల్‌ఫోటో..


# పెన్ పవర్

## తెలంగాణ రౌండప్

గురువారం 17 ఏప్రిల్ 2025 పేజీలు 8


- సర్వే నెం.25/2,4 ప్రభుత్వ స్థలాన్ని 2008 లో రాజీవ్ గృహకల్పకి 18 ఎ. కేటాయింపు..
- అదే స్థలాన్ని కబ్జా చేసినోళ్ళకు 2017లో జీవో నెం.59 కింద రెగ్యులరైజేషన్..
- రెండు పట్టాలతో 496 గజాలు క్రమబద్ధీకరణ చేయగా..!అంతకు రెండింతలు కబ్జా..!
- హౌసింగ్ బోర్డు నిర్లక్ష్యాన్ని అలుసుగా తీసుకున్న, కబ్జాదారులు,అధికారులు..
- కోట్లు విలువచేసే ప్రభుత్వ భూమి ఆక్రమణల పై ముడుపులకే ప్రాధాన్యత..
- అక్రమార్కులకు వరంగా మారిన జీవో నెం. 59 క్రమబద్ధీకరణ..
- పట్టాలను రద్దుచేసి భూమిని స్వాధీనం చేసుకోవాలని ఆకుల సతీష్ ఫిర్యాదు..

# రాజీవ్‌గృహకల్ప స్థలంలో..!

# 59 జీవీతో క్రమబద్ధీకరణ...

**అవగాహనా రాహిత్యంతో కబ్జాదారులకు సహకరిస్తున్న రెవెన్యూ యంత్రాంగం..**



అదనంగా ప్రభుత్వ భూమి కబ్జాలను జేసిబితో చదును..



-2లో

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, ఏప్రిల్ 16:** రాజీవ్ గృహకల్పకి కేటాయించిన భూమిలో జీవో 59 కింద రెగ్యులరైజేషన్ చేసిన వ్యవహారంపై సర్వత్రా విమర్శలు వస్తున్నాయి.. రెవెన్యూ అధికారులు కనీస అవగాహన లేకుండా 59 పట్టాలు జారీచేయడం..! కబ్జాదారులు పట్టాల కంటే, రెండింతలు ప్రభుత్వ భూమిని కబ్జా చేయడం, రెవెన్యూ అధికారులు గుడ్డిగా కట్టబెట్టడం శోచనీయం..! కుత్బుల్లాపూర్ మండలం పేట్ బషీరాబాద్ సర్వే నెంబర్ 25/2,4 భూమిని 2008లో 18 ఎకరాలు రాజీవ్ గృహకల్ప నిర్మాణాల కోసం కేటాయించారు.. సంబంధిత భూమిని నిబంధనలకు విరుద్ధంగా 2017లో జీవో నెంబర్. 59 కింద ఏ విధంగా రెగ్యులరైజ్ చేస్తారని..? రెండు పట్టాలతో, రెండింతలు ప్రభుత్వ భూమి ఆక్రమించుకోవడంపై..! తక్షణమే చర్యలు తీసుకోవాలని, కుత్బుల్లాపూర్ తహశీల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు చేసినట్లు ఆకుల సతీష్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు..

### ఆ ఎమ్మెల్యే కాంగ్రెస్‌లో ఎందుకు చేరారో తెలియడం లేదు..

# డబ్బు కోసం వెళ్లినట్లు చెబుతున్నారు!

- ప్రజలకు ఏదైనా చేయాలనే చిత్తశుద్ధి ఉంటే పార్టీ మారకపోయేవారన్న కవిత
- ఎమ్మెల్యేల పనితీరుపై ర్యాంకులు ఇస్తే సంజయ్‌కి 108వ ర్యాంకు వచ్చిందన్న కవిత
- ఓసారి ముఖ్యమంత్రి, మరోసారి ధర్మపురి అరవింద్‌తో కనిపిస్తున్నారని విమర్శ

**హైదరాబాద్ పెన్ పవర్:**జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ బీఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరడం ఆశ్చర్యం కలిగించిందని, ఆయన ఎందుకు ఆ నిర్ణయం తీసుకున్నారో అర్థం కావడం లేదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. ఆయన డబ్బు కోసమే అధికార పార్టీ వైపు వెళ్లారని అందరూ అంటున్నారని ఆమె పేర్కొన్నారు. ప్రజలకు ఏదైనా చేయాలనే చిత్తశుద్ధి ఉంటే ఆయన పార్టీ మారాల్సిన అవసరం ఉండేది కాదని అన్నారు. ఇటీవల ఎమ్మెల్యేల పనితీరుపై

-2 లో



# తెలంగాణలోని పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వడగండ్ల వాన


- కొన్ని ప్రాంతాల్లో గాలులు గంటకు 50 కిలోమీటర్ల వేగంతో వీచే అవకాశం ఉందని వెల్లడి
- మూడు రోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురువవచ్చునని వెల్లడి
- గరిష్ఠ ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉందన్న హైదరాబాద్ వాతావరణ కేంద్రం

**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వడగండ్ల వాన కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. కొన్ని ప్రాంతాల్లో గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది. రాగల మూడు రోజులు అక్కడక్కడా

-2 లో



# రాజీవ్‌గృహకల్ప స్థలంలో..! 59 జీవోతో క్రమబద్ధీకరణ..



Akula Sathish
Quthullapur assembly
9912345194

16-4-2025

To,

The MRO Garu

~~Bachupally Mandal~~ Qutubullapur Mandal

Medchal District.

Subject: sy no:25/2,4, ped bhasherbad లో RGK నిర్మాణం కోసం2008 కేటాయించిన స్థలంలో 2017మళ్ళీ GO ... ఏ విధంగా రెగ్యులర్రైజేషన్/పట్టాలను తక్షణమే రద్దు చేయడం,తక్షణమే పరిశీలించి చర్యలు తీసుకోవాలని మరియు వారికి కేటాయించిన పట్టాలను పరిశీలించి ప్రభుత్వ భూమిని కాపాడాలని..

Respected sir

నేను మీ దృష్టికి తీసుకువచ్చే విషయం ఏమనగా, సర్వే నెంబర్ 35/2,4 పేడ్ బషీర్ బాద్ కుత్బుల్లాపూర్ మండలం ప్రభుత్వ భూమి ... 18 ఎకరాలు రాజీవ్ గృహకల్ప నిర్మాణాల కోసం 2008 లో కేటాయిస్తూ భూమిని కూడా వారికి స్వాధీనం చేయడం జరిగింది. ఇదే భూమి నందు 2017 లో అప్పటి రెవెన్యూ అధికారులు RGK ఇండ్ల నిర్మాణానికి కేటాయించిన స్థలంలో జీవో నెంబర్ 59 ద్వారా 248 గజాల చొప్పున ఇద్దరు వ్యక్తులకి ఏ విధంగా రెగ్యులరైజేషన్ (doc no 4651/2017,4650/2017) చేసినారు?. రాజీవ్ గృహకల్ప నిర్మాణాల కోసం కేటాయించిన స్థలాన్ని హౌసింగ్ బోర్డ్ అధికారులు స్వాధీనం చేసుకోపోవడన్ని అలుసుగా తీసుకొని జీవో నెంబర్ 59 ద్వారా రెగ్యులరైజ్ చేయడానికి అప్పటి రెవెన్యూ (RI) ఏ విధంగా సహకరించారని, అదేవిధంగా ఈ రెండు పట్టాలని సాకుగా చూపించి మిగిలిన ప్రభుత్వ భూమిని కూడా స్వాధీనం చేసుకొని అక్రమ నిర్మాణాలు చేసుకోవడమే కాకుండా ప్రభుత్వ భూమి కబ్జా చేసుకోవడానికి నాటకం బాగా ఉపయోగపడుతుంది. ఈ విధంగా వారికున్నవి 496 గజాలు భూమి రెండు పట్టాల ద్వారా రెగ్యులరైజేషన్ అవుతే, వారు దాదాపు అంతకుమించి డబుల్ ప్రభుత్వభూమి ఆక్రమించుకొని మాదే అనడం ఎలా సాధ్యమవుతుంది. ఈ విధంగా రాజీవ్ గృహకల్ప కోసం కేటాయించిన స్థలంలో అక్రమ మార్గంలో మరియు నిబంధనలకు విరుద్ధంగా జీవో నెంబర్ 59 ద్వారా రెగ్యులర్ చేయడం చట్ట విరుద్ధమే కాకుండా తక్షణమే రాజీవ్ గృహకల్పనందు రెగ్యులరైజ్ చేసిన విధానాన్ని/పట్టాను రద్దు చేయడం కాకుండా ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకొని రాజీవ్ గుహకల్ప నిర్మాణానికి అప్పజెప్పాలని మరియు వారికి కేటాయించిన పట్టాల కన్నా ఎక్కువ ప్రభుత్వ భూమి ఆక్రమించుకొని నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణంపై తక్షణమే చర్యలు తీసుకోవడానికి పూర్తిస్థాయిలో రికార్డులు పరిశీలించి సర్వే చేసి ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాలని మరియు ప్రభుత్వ భూమిని అక్రమ మార్గంలో రెగ్యులరైజ్ చేసుకోవడం కాకుండా వారికి చెందాల్సిందానికన్నా ఎక్కువ భూమి ఆక్రమించుకున్న ఆక్రమణదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి ప్రభుత్వ భూమి కాపాడి ప్రజా అవసరాలకు వినియోగించాలి.


*ప్రభుత్వ భూమి రాజీవ్ గృహకల్ప నిర్మాణం కోసం 2008లో కేటాయిస్తే 2017లో ఇదే స్థలంలో జీవో నెంబర్ 59 ధర ఏ విధంగా రెగ్యులర్ చేస్తారు? తక్షణమే రెగ్యులరైజేషన్ రద్దు చేయాలి.

*రాజీవ గృహకల్ప కోసం కేటాయించిన స్థలంలో ప్రైవేటు వ్యక్తులకు నిబంధనలకు విరుద్ధంగా రెగ్యులర్ చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలి.

*సర్వే నెంబర్ 25 నందు పట్టాల కన్నా ఎక్కువ ప్రభుత్వ భూమి నాక్రమించుకొని మరియు అక్రమ నిర్మాణం చేసుకున్న ఆక్రమణదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయండి.

*సర్వే నెంబర్ 25 నందు పట్టాలు మరియు ప్రభుత్వ భూమి విస్తీర్ణం పై పూర్తిస్థాయిలో దర్యాప్తు జరపాలని దోషులపై చర్యలు తీసుకోవాలని మనవి.

(A. Sathish)
9912345194




## బాధ్యులపై కేసులు నమోదు చేయాలని డిమాండ్..

ఈ సందర్భంగా ఆకుల సతీష్ మాట్లాడుతూ సర్వే నెంబర్ 25/2,4 పేడ్ బషీర్ బాద్ కుత్బుల్లాపూర్ మండలం ప్రభుత్వ భూమి దాదాపు 18 ఎకరాలు రాజీవ్ గృహకల్ప నిర్మాణాల కోసం 2008 లో కేటాయిస్తూ భూమిని కూడా వారికి అప్పగించారు.. ఇదే భూమిని 2017 లో అప్పటి రెవెన్యూ అధికారులు జీవో నెంబర్ 59 ద్వారా 248 గజాల చొప్పున ఇద్దరు వ్యక్తులకి (డాక్యుమెంట్ నెం 4651/2017, ) అండ్ 4650/2017) ఏ విధంగా క్రమబద్ధీకరణ చేశారని ప్రశ్నించారు..? రాజీవ్ గృహకల్ప నిర్మాణాల కోసం కేటాయించిన స్థలంపై హౌసింగ్ బోర్డ్ అధికారులు నిర్లక్ష్యం వహించినట్లు స్పష్టమవుతుందని ఫిర్యాదు చేశారు.. హౌసింగ్ బోర్డు స్వాధీనం చేసుకోపోవడాన్ని అలుసుగా తీసుకొని జీవో నెంబర్ 59 ద్వారా రెగ్యులరైజ్ చేయడానికి అప్పటి రెవెన్యూ (ఆర్ఐ) ఏ విధంగా సహకరించారని అన్నారు..మరోవైపు ఈ రెండు పట్టాల సాకుగా చూపించి మిగిలిన ప్రభుత్వ భూమిని కబ్జాచేసి, అక్రమ నిర్మాణాలు చేపట్టడం విశేషం.. రికార్డులు పరిశీలించి అక్రమ నిర్మాణంపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆకుల సతీష్ డిమాండ్ చేశారు.. ఆక్రమణదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి ప్రభుత్వ భూమి కాపాడే ప్రజా అవసరాలకు వినియోగించాలని కోరారు.. కార్యక్రమంలో ఎల్ల స్వామి ,అరుణ్ రావు, ఈశ్వర్ రెడ్డి, చందు తదితరులు పాల్గొన్నారు..

## తెలంగాణలోని పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వడగండ్ల వాన

- మొదటి పేజీ తరువాయి

తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. గరిష్ఠ ఉష్ణోగ్రతలు 2 నుంచి 3 డిగ్రీల మేర పెరిగే అవకాశం ఉందని తెలిపింది. జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, వరంగల్, సిద్దిపేట, జనగామ, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, మెదక్, మహబూబాబాద్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల్, నాగర్ కర్నూల్ తదితర జిల్లాల్లో వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది.

## ఆ ఎమ్మెల్యే కాంగ్రెస్‌లో ఎందుకు చేరారో తెలియడం లేదు.. డబ్బు కోసం వెళ్లినట్లు చెబుతున్నారు!

- మొదటి పేజీ తరువాయి

ర్యాంకులు ఇచ్చారని, 119 మంది ఎమ్మెల్యేల్లో సంజయ్‌కు 108వ ర్యాంకు వచ్చిందని ఆమె ఎద్దేవా చేశారు. జగిత్యాల ఎమ్మెల్యే ఎంత గొప్పగా పని చేస్తున్నారో ఈ ర్యాంకును బట్టి తెలుస్తోందని అన్నారు. అసెంబ్లీలో ఆయన ప్రజా సమస్యలపై ఎప్పుడు మాట్లాడలేదని, ఒక్కసారైనా నోరు విప్పింది లేదని విమర్శించారు.

ఎమ్మెల్యే సంజయ్ ఒకసారి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కనిపిస్తారని, మరోసారి బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్‌తో కలిసి కనిపిస్తారని, ఆయన అయోమయంలో ఉన్నట్లుగా ఉందని అన్నారు. ఆయన ఏ పార్టీలో ఉన్నప్పటికీ జగిత్యాలకు రావాల్సిన పథకాలు, నిధులు తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ నెల 27వ తేదీన జరగనున్న బీఆర్ఎస్ మహాసభ కుంభమేళా తరహాలో ఉంటుందని అన్నారు. ఈ సభకు లక్షలాది మంది తరలి వస్తారని, జగిత్యాల నియోజకవర్గం నుంచి అత్యధిక సంఖ్యలో ప్రజలు హాజరు కావాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పుట్టి 25 ఏళ్లు కావడంతో ఈసారి సభకు ప్రత్యేకత ఉందని అన్నారు. ఈ రజతోత్సవ వేడుకలు కేవలం బీఆర్ఎస్ పార్టీకి సంబంధించినవి కావని, తెలంగాణ ప్రజల పండుగ అని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం రాకముందు మనల్ని తెలుగోళ్లు అనేవారు తప్ప, తెలంగాణవాళ్లు అనే గుర్తింపు లేదని అన్నారు. తెలంగాణవాళ్లు అనే ప్రత్యేక గుర్తింపును తీసుకువచ్చింది కేసీఆర్ అని కవిత అన్నారు.

## స్మితా సబర్వాల్‌కు నోటీసులపై స్పందించిన మంత్రి శ్రీధర్ బాబు

- స్మితా సబర్వాల్ పోస్టుపై చట్ట ప్రకారం వెళతామన్న మంత్రి
- సుప్రీంకోర్టు ఆదేశాలను పాటిస్తామన్న శ్రీధర్ బాబు
- రాష్ట్ర బీజేపీ నేతలు ఇచ్చిన సమాచారంతో మోదీ మాట్లాడారన్న మంత్రి



హైదరాబాద్ పెన్ పవర్:కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై ఐఏఎస్ అధికారిణి స్మితా సబర్వాల్ చేసిన పోస్టుపై చట్టప్రకారం తాము ముందుకు వెళతామని తెలంగాణ మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఫొటోను షేర్ చేసినందుకు పోలీసులు ఆమెకు నోటీసులు జారీ చేయడంపై ఆయన ఈ విధంగా స్పందించారు. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో సుప్రీంకోర్టు ఆదేశాలను తప్పకుండా పాటిస్తామని మంత్రి తెలిపారు. కంచ గచ్చిబౌలి భూములు ప్రభుత్వానివేనని సుప్రీంకోర్టు కూడా స్పష్టం చేసిందని గుర్తు చేశారు. నకిలీ వీడియోలు, ఫొటోలు అన్ని వ్యవస్థలను ప్రభావితం చేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ భూముల విషయం కోర్టు పరిధిలో ఉన్నందున దీనిపై ఏమీ మాట్లాడలేమని పేర్కొన్నారు. నెమళ్లు జనావాసాల్లోకి రావడం సహజమేనని అన్నారు. తెలంగాణ రాష్ట్ర బీజేపీ నేతలు ఇచ్చిన తప్పుడు సమాచారంతోనే కంచ గచ్చిబౌలి భూములపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మాట్లాడారని మంత్రి శ్రీధర్ బాబు ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిర్వీర్యం చేయాలని కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. తమది కూలగొడితే కూలిపోయే ప్రభుత్వం కాదని స్పష్టం చేశారు. బీజేపీ, బీఆర్ఎస్ కలిసి కుట్ర పన్నుతున్నట్లుగా భావిస్తున్నామని ఆయన అనుమానం వ్యక్తం చేశారు.

# నీకు అత్తాకోడళ్ల సిన్మా చూపిస్తా..ఎర్రబెల్లికి యశస్విని రెడ్డి మాస్ వార్నింగ్





**హైదరాబాద్ పెన్ పవర్:**మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పై పాలకుర్తి MLA యశస్విని రెడ్డి ఫైర్ అయ్యారు.కాంగ్రెస్ నాయకులను తక్కువ అంచనా వేయొద్దన్నారు. కాంగ్రెస్ నాయకుల జోలికి వస్తే పొలిమేర వరకు తరిమికొడతామని హెచ్చరించారు. ఎర్రబెల్లి వయస్సుతో పాటు హుందాతనాన్ని కాపాడుకోవాలని హితవు పలికారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరని ఊరు ఉండదన్నారు. కాంగ్రెస్ సత్తా ఏంటో లోకల్ బాడీ ఎన్నికల్లో చూపిస్తాం..అక్కడ చూసుకుందాం.. మీ సత్తా ఏంటో?.. మా సత్తా ఏంటో అంటూ మాస్ వార్నింగ్ ఇచ్చారుఎమ్మెల్యే యశస్వి. మీడియాతో మాట్లాడిన యశస్విని రెడ్డి.. అమ్మాయి చిన్నగా ఉంది.. సాఫ్ట్ గా ఉందని అనుకోకండి. మీకు అంతా ఇంట్రెస్ట్ ఉంటే అత్త-కోడళ్ళ సినిమా, సిరియల్ చూపిస్తా. ఇంకోసారి అత్తకోడళ్ళు అని మాట్లాడితే మర్యాదగా ఉండదు.. అందరికీ కుటుంబాలు ఉన్నాయి. పాలకుర్తినీ దోచుకుంది, దాచుకుందిBRS, మాజీ మంత్రి ఎర్రబెల్లి కాదా?BRS నేతలు భూ కబ్జాలు, దందాలు చేసి ప్రజలు సొమ్ము దోచుకున్నారు. మీ ఇండ్లలో పెళ్ళాలు.. బిడ్డలు.. అత్తకోడలు లేరా?...మా ఇంట్లోనే ఎందుకు తొంగిచూస్తున్నారు. మేంఅడోళ్ళం కాదు... ఆడ పులులం. అత్తకోడళ్ళు పార్టీ కాపాడుకుంటూ పాలకుర్తినీ అభివృద్ధి చేస్తున్నారు. పాలకుర్తి ని వదిలేపెట్టి వెళ్లను ... నీ అంతా చూసే పోతా. మా కాంగ్రెస్ నేతల పావుగా వాడుకుంటున్న వారిని అంతాకూడా చూస్తా. గెలిచినప్పటి నుంచి మమ్మల్ని ఏడిపిస్తున్నారు... తప్పకుండా గుణపాఠం చెప్తా. కోవర్టులను ఏరిపారేస్తాం. MLA గా గెలిచాక పాలకుర్తికి చాలా నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేస్తున్నాం. హైదరాబాద్ వెళ్లి ఫ్యామిలీతో కాకుండా నిధుల కోసం సీఎంను పదే పదే కలుస్తాను. అభివృద్ధి కాకుండా పచ్చకామెర్లు ఉన్నవాళ్లకు అంతా పచ్చకామెర్లలాగానే కనిపిస్తుంది అని ఎర్రబెల్లికి మాస్ వార్నింగ్ ఇచ్చారు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి.

# గ్రూప్-1 పరీక్షలో భారీ స్కామ్.. సీబీఐ విచారణ చేయించాలి




**హైదరాబాద్ పెన్ పవర్:** గ్రూప్-1 పరీక్షలో భారీ స్కామ్ జరిగిందని బీఆర్ఎస్ నేత, హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. మొత్తం 21,093 మంది మెయిన్స్ పరీక్ష రాస్తే.. 21,103 మందికి ఫలితాలు ఎలా ఇచ్చారు..? ఆ 10 మంది అదనంగా ఎలా వచ్చారని ప్రశ్నించారు. పరీక్ష రాసిన వాళ్ళకంటే ఎక్కువ మందికి రిజల్ట్ ఇస్తారని నిలదీశారు. ఉర్దూ మీడియంలో మొదటగా 9 మంది అని చెప్పి.. తర్వాత 10 అంటున్నారు.. ఒక్కరు ఎలా పెరిగారని క్వశ్చన్ చేశారు. యూపీఎస్సీలో ప్రిలిమ్స్‌కు, మెయిన్స్ కు ఒకేటే హాల్ టికెట్ ఉంటుందని.. మరీ ఇక్కడ ప్రిలిమ్స్, మెయిన్స్‌కు ఎందుకు వేర్వేరుగా హాల్ టికెట్ నెంబర్లు ఇచ్చారన్నారు. కమిషన్లు తీసుకోని ఫలితాలు ఇచ్చారని ఆరోపించారు. 438 సిరీస్?లో ఉన్న వారందరికీ ఒకే మార్కులు ఎలా వస్తాయన్నారు. కాంగ్రెస్ నేత రాములు నాయక్ కోడలికి మల్టీ జోన్‌లో ఫస్ట్ ర్యాంక్ వచ్చింది. తన కోడలు పరీక్షల కోసం 18 గంటలు చదివిందని రాములు నాయక్ చెప్పారు. ఆయన కోడలు మాత్రం రోజు 5 గంటలు చదివానని చెప్పింది. ఇద్దరిలో ఎవరు చెప్పేది నిజమని ప్రశ్నించారు. కోటి ఉమెన్స్ కాలేజ్‌లో అమ్మాయిలు మాత్రమే పరీక్షా రాశారని.. ఈ సెంటర్లో పక్కా స్కామ్ జరిగిందని ఆరోపించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం అన్ని విభాగాల్లో ఫెయిల్ అయ్యిందని.. స్కాములు చేస్తోందని అన్నారు. గ్రూప్ 1 అవకతవకలపై కేంద్రమంత్రి, బీజేపీ నేత బండి సంజయ్ ఎందుకు నోరు విప్పడం లేదని ప్రశ్నించారు. బీజేపీకి నిరుద్యోగుల మీద ప్రేమ ఉంటే సీబీఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. బండి సంజయ్ సీఎం రేవంత్ రెడ్డితో లాలూచీ పడ్డారని.. అందుకే సైలెంట్?గా ఉన్నారన్నారు. కాంగ్రెస్, బీజేపీ మధ్య మ్యాచ్ ఫిక్సింగ్ జరిగిందని ఆరోపించారు. గ్రూప్ 1 అవకతవకలపై జ్యూడిషియల్, సీబీఐ విచారణ జరిపాలని డిమాండ్ చేశారు. గ్రూప్ 1ను రద్దు చేయాలన్నారు.

## తిరుమల గోశాలను పరిశీలించిన సీపీఐ నారాయణ

- గోశాలలో సిబ్బంది నిర్లక్ష్యం లేదన్న నారాయణ
- ఆవులన్నీ పుష్టిగా ఉన్నాయని వ్యాఖ్య
- గోశాలను వైసీపీ రాజకీయాలకు వాడుకోవడం కరెక్ట్ కాదని విమర్శ



**హైదరాబాద్ పెన్ పవర్:** తిరుమలలోని ఎస్వీ గోశాలలో వందకు పైగా ఆవులు మరణించా యంటూ వైసీపీ నేత భూమన కరుణాకర్ రెడ్డి ఆరోపించిన సంగతి తెలిసిందే. భూమన వ్యాఖ్యలను కూటమి నేతలు ఖండించారు. ఈ క్రమంలో తిరుమల గోశాలను సీపీఐ నారా యణ పరిశీలించారు. గోవుల ఆరోగ్య పరిస్థితి, దాణాపై ఆరా తీశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్య లు చేశారు. టీటీడీ గోశాలలో సిబ్బంది నిర్లక్ష్యం ఎక్కడా లేదని సీపీఐ నారాయణ అన్నారు. ప్రతినిత్యం గోవులను వైద్యులు పర్యవే క్షిస్తున్నారని తెలిపారు. గోవులకు కావాల్సినంత దాణా ఉందని... ఆవులన్నీ పుష్టిగా ఉన్నాయని తెలిపారు. గోశాలను వైసీపీ రాజకీయాలకు వాడుకోవడం కరెక్ట్ కాదని అన్నారు. టీటీడీ గౌరవం తగ్గేలా మాట్లాడవద్దని సూచించారు. గోశాల మాజీ డైరెక్టర్ హరినాథరెడ్డిపై ఎన్నో ఆరోపణలు ఉన్నాయని... ఆయనను సస్పెండ్ చేయడం కాదు, విధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. గతంలో గోవులకు పురుగుల దాణా పెట్టారని మండిపడ్డారు. కాంట్రాక్ట్ ఉద్యోగుల నుంచి హరినాథరెడ్డి కమీషన్లు తీసుకునేవారని ఆరోపించారు.

## కంచ గచ్చిబౌలి భూముల్లోని చెట్ల నరికివేతపై సుప్రీం తీవ్ర వ్యాఖ్యలు

- అనుమతుల్లేకుండా చెట్లు కొట్టివేసినట్లైతే సీఎస్ సహా అధికారులంతా జైలుకేనని వార్నింగ్
- తెలంగాణలో వాల్టా చట్టం అమలులో ఉందన్న అమికస్ క్యూరీ
- ఆ చట్ట ప్రకారమే చెట్ల నరికివేత చేపట్టినట్లు కోర్టుకు వివరణ

**హైదరాబాద్ పెన్ పవర్:**కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై దేశ అత్యున్నత న్యాయ స్థానం తీవ్రంగా స్పందించింది. ఆ భూముల్లో చెట్ల నరికివేతపై ఆగ్రహం వ్యక్తం చేసింది. అనుమతులు తీసుకోకుండా చెట్లను కొట్టివేసినట్లు తేలితే తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) సహా సంబంధిత అధికారులు అందరినీ జైలుకు పంపిస్తామని హెచ్చరించింది. ఈ మేరకు కంచ గచ్చిబౌలి భూముల వివాదంపై బుధవారం జరిగిన విచారణ సందర్భంగా జస్టిస్ బీఆర్ గవాయి నేతృత్వంలోని సుప్రీం ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. చెట్లు కొట్టేసే ముందు 1996లో సుప్రీంకోర్టు ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం అనుమతులు తీసుకున్నారా లేదా స్పష్టంగా చెప్పాలని జస్టిస్ బీఆర్ గవాయ్ తెలంగాణ ప్రభుత్వం తరపు న్యాయవాది అభిషేక్ మను సింఘ్విని ప్రశ్నించారు. చట్ట ప్రకారం అనుమతులు తీసుకున్నాకే జామాయిల్ తరహా చెట్లు, పొదలను తొలగించినట్లు సింఘ్వీ కోర్టుకు తెలిపారు. తెలంగాణలో వాల్టా చట్టం అమలులో ఉందని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఈ చట్టం ప్రకారమే రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించిందన్నారు. రూ.10వేల కోట్లకు మార్టిగేజ్ చేశారని సీఈసీ నివేదికలో పొందుపరిచిన వివరాలను అమికస్ క్యూరీ కోర్టు దృష్టికి తీసుకురాగా, చెట్ల నరికివేతకు అనుమతులు తీసుకున్నారా లేదా అనేదే తమకు ముఖ్యమని, ఆ భూముల మార్టిగేజ్ విషయం తమకు అనవసరమని జస్టిస్ బీఆర్ గవాయి తేల్చి చెప్పారు. ఇరుపక్షాల వాదనలు విన్న ధర్మాసనం.. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై స్టేటస్ కో కొనసాగించాలని ఆదేశిస్తూ కేసు విచారణను మే 15వ తేదీకి వాయిదా వేసింది.

# నారాయణపూర్- కొండ గావ్ అడవుల్లో ఎన్ కౌంటర్ ?

**హైదరాబాద్ పెన్ పవర్:** చత్తీస్ ఘడ్ రాష్ట్రంలోని నారాయణ పూర్ - కొండగావ్ అడవుల్లో ఈరోజు ఉదయం భారీ ఎన్కౌంటర్ జరిగినట్లు సమాచారం. నారాయణపూర్ సరిహద్దు అటవీ ప్రాంతంలో మావో యిస్టులు సంచరిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది, దీంతో భద్రత సిబ్బంది గాలింపు చేపట్టారు. అక్కడ మావోయి స్టులను గుర్తించిన పోలీ సులు కాల్పులు జరిపా రు.ఈ ఘటనలో ఇద్దరు మావోయిస్టులు మృతి చెందినట్లు పోలీసులు గుర్తించారు. కూంబింగ్ చేపడుతున్న భద్రత బలగాలపై మావో యిస్టులు కూడా ఎదురు కాల్పులకు దిగటంతో.. ఆ ప్రాంతం కాల్పుల మోతతో దద్దరిల్లి పోయింది. అయితే ప్రస్తుతం ఇంకా గాలింపు చర్యలు సాగుతున్నాయని బస్తర్ ఐజి సుందరరాజ్ తెలిపారు.

## గచ్చిబౌలిలో డ్రగ్స్ స్వాధీనం

**పోలీసుల అదుపులో మాజీ ఉన్నతాధికారి కుమారుడు**

**హైదరాబాద్ పెన్ పవర్:** గచ్చిబౌలి పోలీసు స్టేషన్ పరిధిలోని శరత్ సిటీ మాల్ వెనుక గల ఓ అపార్ట్మెంట్ లో రంగారెడ్డి జిల్లాటాస్క్ ఫోర్స్ పోలీసులు డ్రగ్స్ను స్వాధీనం చేసుకున్నారు. ఉత్తరప్రదేశ్ మాజీ సీఎస్ కుమారుడు వద్ద నుంచి మాదకద్రవ్యాల స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని అదుపులోకి తీసుకునేందుకు ప్రయత్నించగా.. డీటీఎఫ్ టీమ్ తో వాగ్వాదానికి దిగారు. అతను ఎక్కడి నుంచి డ్రగ్స్ తీసుకువచ్చాడు. ఎవరికి డ్రగ్స్ సరఫరా చేస్తున్నాడన్నదానిపై సంబంధిత అధికారులు ఆరా తీస్తున్నారు. ఉత్తరప్రదేశ్ మాజీ సీఎస్ కుమారుడు కావడంతో గోప్యంగా విచారణ జరుపుతున్నారు పోలీసులు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.


## పేదల కు సీఎం రిలీఫ్ ఫండ్ ఓ వరం ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర రెడ్డి

**హైదరాబాద్ పెన్ పవర్:** పేదలకు అపత్కాలంలో సీఎం రిలీఫ్ ఫండ్ ఓ వరమని కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు టీడీపీ ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి అన్నారు. స్థానిక ఎమ్మెల్యే నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన 15 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజురైన రూ.28లక్షల 73 వేల739 విలువ గల చెక్కులను ఆయన పంపిణీ చేశారు. - బిలిఈసందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ వేలాది మంది పేద, మధ్య తరగతి ప్రజలకు సీఎం సహాయ నిధి ద్వారా ఆర్థిక చేయూతనందించడం జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 10 నెలలలో 32 మంది పేదలకు వైద్య సేవల కోసం సీఎం సహాయనిధి ద్వారా 50లక్షల చెక్కులు అందించినట్లు ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి తెలిపారు.

## యావత్ పోలీసు సిబ్బందికి సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు

**హైదరాబాద్ పెన్ పవర్:**అత్యుత్తమ పనితీరుతో తెలంగాణ పోలీసు శాఖ దేశంలోనే అగ్రస్థానంలో నిలిచినందుకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి యావత్ పోలీసు సిబ్బందికి అభినందనలు తెలిపారు. 'ఇండియా జస్టిస్ రిపోర్ట్-2025' ప్రకారం, కోటి కంటే ఎక్కువ జనాభా ఉన్న 18 రాష్ట్రాలలో పోలీసింగ్ విషయంలో తెలంగాణ పోలీసు శాఖ మొదటి స్థానంలో నిలిచింది. టాటా ట్రస్ట్, సెంటర్ ఫర్ సోషల్ జస్టిస్, కామన్ కాజ్ వంటి ప్రఖ్యాత సంస్థలు రూపొందించిన ఈ నివేదికలో తెలంగాణకు గొప్ప గుర్తింపు దక్కడం రాష్ట్ర పోలీసుల కృషికి దక్కిన గౌరవమని, ఈ ఘనత రాష్ట్ర ప్రజలందరికీ గర్వకారణమని ముఖ్యమంత్రి అన్నారు. శాంతిభద్రతలు కాపాడడం, నేరాలను నియంత్రించడం, నేరస్థులపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు కేసుల నమోదులో పారదర్శకత చూపడం ద్వారా తెలంగాణ పోలీసులు రాష్ట్రంలో శాంతి, న్యాయం నిలబెట్టడంలో విజయవంతమయ్యారని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. రాజీలేని కర్తవ్య నిర్వహణతో పోలీసులు ప్రజల్లో నమ్మకాన్ని పెంచారని, ప్రజా పాలనలో ఈ విజయం పోలీసు శాఖ సమిష్టి కృషి ఫలితమని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. భవిష్యత్తులో మరిన్ని ఇలాంటి విజయాలను తెలంగాణ పోలీసులు సాధించాలని ఆయన ఆకాంక్షించారు.

# తరుచుగా అలసట, బలహీనతతో బాధపడుతున్నారా?.. అయితే C విటమిన్ లోపమే..అధిగమించాలంటే ఇవి తినండి



**హైదరాబాద్ పెన్ పవర్:**ఆరోగ్యంగా ఉండాలంటే విటమిన్లు చాలా ముఖ్యం..ఇవి శరీరానికి శక్తి, ఆరోగ్యాన్నిస్తాయి .ఏదైనా ఒక విటమిన్ లోపం ఉండే అది శరీరం మొత్తాన్ని ప్రభావితం చేస్తుంది.విటమిన్లలో C విటమిన్ చాలా కీలకమైనది. అటువంటి సి విటమిన్ లోపిస్తే. శరీరం త్వరగా అలసిపోవడం, బలహీనత ఏర్పడుతుంది. మరి విటమిన్ సి లోపాన్ని అధిగమించడానికి ఎటువంటి ఆహారం తీసుకోవాలి. ఏ ఆహార పదార్థాలలో విటమిన్ సి అధికంగా ఉంటుంది? వంటి విషయాలను తెలుసుకుందాం. సి విటమిన్ రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. రోగకారకాలతో పోరాడేందుకు శక్తినిస్తుంది. సి విటమిన్ లోపిస్తే రోగనిరోధక శక్తి తగ్గడం, వ్యాధులకు నిలయంగా మారుతుంది. త్వరగా అనారోగ్యానికి గురవుతారు. చిన్న జలుబు కూడా శరీరంపై దాని ప్రభావాన్ని చూపడం ప్రారంభిస్తుంది. బలహీనమైన రోగనిరోధక శక్తి కారణంగా జుట్టు రాలడం ప్రారంభమవుతుంది. ఎముకలు బలహీనంగా మారతాయి. ముఖంపై అకాల వృద్ధాప్య గుర్తులు వస్తాయి. విటమిన్ సి లోపం నోటి ఆరోగ్యాన్ని అంటే దంతాలు, చిగుళ్ళపై కూడా ప్రభావం చూపుతుంది. శరీరంలో విటమిన్ సి లోపం ఉంటే మొత్తం శరీర నిర్మాణం క్షీణిస్తుంది. విటమిన్ సి పొందాలంటే ఆహారంలో కొన్ని ప్రత్యేక ఆహారాలను చేర్చుకోవాలి. ఇది శరీరానికి రోజువారీ విటమిన్ సి అవసరాలను తీర్చడాన్ని సులభతరం చేస్తుంది. రోజువారీ విటమిన్ సి అవసరాలను తీర్చగల అనేక ఆహార పదార్థాలు ,పానీయాలు ఉన్నాయి. వాటి గురించి..

విటమిన్ సి అధికంగా ఉండే ఆహార పదార్థాలు

**ఆమ్లా(ఉసిరికాయ):** ఉసిరికాయలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ప్రతి రోజూ ఏ రూపంలో అయినా ఒక ఉసిరికాయ తినడం ఆరోగ్యానికి చాలా మంచిది. మీడియం సైజు ఉసిరికాయ తినడం వల్ల శరీరానికి 600 నుంచి 700 మి.గ్రాముల విటమిన్ సి లభిస్తుంది. ప్రతిరోజూ ఆమ్లా రసం, ఆమ్లా పొడి, ఆమ్లా ఊరగాయ లేదా ఆమ్లా చట్నీ తినవచ్చు.

**జామ:** చాలా మంది విటమిన్ సి పుల్లని పదార్థాలలో మాత్రమే అత్యధికంగా లభిస్తుందని అనుకుంటారు. కానీ ఇది అస్సలు నిజం కాదు. పండ్లలో జామలో విటమిన్ సి సమృద్ధిగా ఉంటుంది. రోజూ మిడిల్ సైజ్ జామ తినడం వల్ల దాదాపు 228 మిల్లీగ్రాముల విటమిన్ సి లభిస్తుంది. కాబట్టి డైలీ ఆహారంలో జామను ఖచ్చితంగా తినండి.

**కివి:** విటమిన్ సి లోపాన్ని రోజూ కివి తినడం ద్వారా కూడా అధిగమించవచ్చు. రోజూ 1 కివి తినండి.1 కివిలో దాదాపు 92 మి.గ్రా విటమిన్ సి ఉంటుంది. దీంతో రోజువారీ అవసరాలను కావాల్సిన సి విటమిన్ పొందవచ్చు.

**బొప్పాయి:** కప్పు బొప్పాయి తినడం ద్వారా శరీరానికి 88 మి.గ్రా విటమిన్ సి లభిస్తుంది. కాబట్టి బొప్పాయిని రోజువారీ ఆహారంలో చేర్చుకోండి. వేసవిలో కడుపు ఆరోగ్యంగా ఉండటంలో బొప్పాయి సహాయపడుతుంది. శరీరానికి అవసరమైన ఇతర విటమిన్లను కూడా అందిస్తుంది. బొప్పాయి తినడం ద్వారా విటమిన్ సి లోపాన్ని అధిగమించవచ్చు.

**నారింజ,నిమ్మకాయలు:** నారింజ సీజనల్ గా దొరికే పండ్లు. నిమ్మకాయలు కూడా విటమిన్ సికి మంచి వనరులు. సిట్రస్ పండ్లలో విటమిన్ సి కనిపిస్తుంది. రోజుకు ఒక మీడియం నారింజ తినడం వల్ల శరీరానికి 70 మి.గ్రా విటమిన్ సి లభిస్తుంది. నారింజ రసం కూడా తాగవచ్చు. 100 గ్రాముల నిమ్మకాయ తినడం వల్ల శరీరానికి 50నుంచి 60 మి.గ్రా విటమిన్ సి లభిస్తుంది. కాబట్టి విటమిన్ సి లోపం ఉన్నవారు తప్పకుండా మీ డైలీ ఆహారంలో ఈ పండ్లను చేర్చుకోండి. విటమిన్ సి పొందండి.. ఆరోగ్యంగా ఉండొచ్చు.

# లావణ్య ఇంటి ముందు రాజ్ తరుణ్ పేరెంట్స్ ఆందోళన



**హైదరాబాద్ పెన్ పవర్:**రాజ్ తరుణ్ లావణ్య వివాదం మళ్లీ మొదలైంది. ఏప్రిల్ 16న రాజ్ తరుణ్ తల్లిదండ్రులు కోకాపేటలోని లావణ్య ఇంటి ముందు ఆందోళనకు దిగారు. లావణ్య ఉంటున్న ఇల్లు రాజ్ తరుణ్ ది అని.. తన కొడుకు కష్టపడి కట్టుకున్న ఇల్లు అని అన్నారు. లావణ్య తమ ఇంట్లో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతోందని ఆరోపించారు. సొంత ఇల్లు ఉండి తాము బయట ఎందుకు ఉండాలని నిలదీశారు. తాము నడవలేని స్థితిలో ఉన్నామని.. తమ ఇల్లు తమకు కావాలని న్యాయం చేయాలని కోరుతున్నారు. అయితే ఇది తన ఇల్లు అని..ఈ ఇంట్లో 15 ఏళ్లుగా ఉంటున్నానని లావణ్య చెబుతున్నారు. రాజ్ తరుణ్ తల్లిదండ్రులు 15 మందిని తీసుకొచ్చి తనపై దాడి చేయించారని లావణ్య ఆరోపిస్తున్నారు. తన ఇంటి ముందు సీసీ కెమెరాలు ధ్వంసం చేశారని చెప్పారు. ఈ విషయం కోర్టులో ఉందని..అక్కడే తేల్చుకుంటానని లావణ్య అన్నారు. రాజ్తరుణ్ పై పెట్టిన కేసులను వాపస్ తీసుకుంటానని, అతడి కాళ్లు పట్టుకుని సారీ చెప్తానని లావణ్య 2025 ఫిబ్రవరి 13 నార్సింగిలో మీడియాతో చెప్పింది. ఒక్క చాన్స్ ఇస్తే కాళ్లు పట్టుకొని రాజ్ తరుణ్ ను క్షమించమని అడుగుతానని చెప్పింది. రాజ్ తరుణ్ పేరెంట్స్ కి కూడా క్షమాపణలు చెప్తానంది. మస్తాన్ సాయి తనను డ్రగ్స్ కేసులో ఇరికించాడని, చెప్పుడు మాటలు విని ఆవేశంలో రాజ్ తరుణ్ పై కేసు పెట్టానని పశ్చాత్తాపం వ్యక్తం చేసింది. మస్తాన్ సాయి తనతోపాటు పలువురు యువతులతో అసభ్యంగా ప్రవర్తించాడని, న్యూడ్ వీడియోలు, ఫొటోలు తీసి బెదిరించాడని ఆరోపించింది. వివాదాలకు ఇక ఫుల్ స్టాప్ పెట్టాలని అనుకుంటున్నానని, తన పోరాటం ఇకపై మస్తాన్ సాయిపైనే ఉంటుందని చెప్పింది. తనను చంపేందుకు చాలా మంది కుట్రలు చేస్తున్నారని, తాను బతికి ఉంటానో.. లేదో.. కూడా తెలియదని, బతికి ఉండగానే రాజ్ తరుణ్ తనకు సారీ చెప్పేందుకు అవకాశం ఇవ్వాలని కోరింది.మళ్లీ ఇవాళ రాజ్ తరుణ్ పేరెంట్స్ తో గొడవకు దిగడం ఆసక్తికరంగా మారింది.

# రేడియో ట్యాగ్ ఫాల్కన్ పక్షి..ఆఫ్రికా నుంచి సైబీరియాకు.. ఇండియాలో హాల్ట్



**హైదరాబాద్ పెన్ పవర్:**అముర్ ఫాల్కన్ పక్షులు..పావురం సైజులో ఉండే ఈ పక్షులు ఖండాంతరాలు దాటి సుదీర్ఘ ప్రయాణం ఆశ్చర్యం కలిగిస్తుంది. వేటాడే పక్షులలో వేల కిలోమీటర్లు ప్రయాణించే ఈ రాప్టర్లు.. వేసవిలో ఆఫ్రికానుంచి సైబీరియాకు వలస పోతాయి. ఈశాన్య భారత దేశం వీటికి పిటిపాట్..అంతేకాదు విశ్రాంతి, ఆహారం కోసం కీలక ప్రదేశం. ఈ పక్షుల అద్భుతమైన సుదీర్ఘ వలస ప్రయాణం గురించి తెలుసుకునేందుకు భారత్ కు చెందిన పరిశోధకులు రెండు ఫాల్కన్ పక్షులకు ట్యాగ్ చేశారు. అవి తిరుగు ప్రయాణంలో మరో పదిరోజుల్లో ఇండియాకు చేరబోతున్నాయి.. వేలకిలోమీటర్లుప్రయా ణించే ఈ ఫాల్కన్ పక్షుల గురించి పూర్తి వివరాలు తెలుసుకుందాం.. ప్రతియేటా వేలాది అముర్ ఫాల్కన్లు (ఫాల్కో అమురెన్సిస్) భారతదేశం గుండా ఖండాలను దాటుతూ అసాధారణ ప్రయాణం సాగిస్తాయి. ఈ పక్షుల సుదీర్ఘ వలప ప్రయాణం, వాటిని రక్షణను మరింత లోతుగా అధ్యయనం చేసేందుకు వైల్డ్ లైఫ్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ఇండియా(%ఔ××%) 2018లో మణిపూర్ లో తమెంగ్ లాంగ్ ప్రాంతంలో ఉపగ్రహ ట్యాగింగ్ చేశారు. పక్షులను ట్యాగ్ చేయడం ద్వారా వాటి మార్గాలు, ప్రవర్తన, మనుగడ రేటును పరిశోధకులు పర్యవేక్షిస్తున్నారు. వలస పక్షులను రక్షించడంలో అంతర్జాతీయ సహకారం కోసం ఈ డేటా చాలా కీలకమైనది. అముర్ ఫాల్కన్ పక్షుల అద్భుత ప్రయాణం రష్యా ,ఈశాన్య చైనాలోని సుదూర తూర్పు ప్రాంతాలలో ఉన్న అముర్ ప్రాంతంలో ప్రారంభమవుతుంది. దాదాపు 22వేల కిలోమీటర్ల ప్రయాణం సాగించి సైబీరియాకు చేరుకుంటాయి. అవి వేసవిలో ఇక్కడ సంతానోత్పత్తి చేస్తాయి.చెట్ల కుహరాలలో గూడు కట్టుకుని కీటకాలను తింటాయి.సెప్టెంబర్ నాటికి ఉష్ణోగ్రతలు తగ్గడం ప్రారంభించినప్పుడు అవి దక్షిణం వైపు వలస వెళ్ళడం ప్రారంభించి చైనా,భారతదేశం గుండా వేల కిలోమీటర్లు ఎగురుతాయి. తరువాత అరేబియా సముద్రం మీదుగా ఆఫ్రికా వైపు నిరంతరాయంగా ప్రయాణించడం ప్రారంభిస్తాయి. ఈ పక్షులు వేసవిలో బోట్స్వానా, నమీబియా ,దక్షిణాఫ్రికా వంటి దేశాలకు చేరుకుంటాయి. అక్కడ శీతాకాలం గడిపిన తర్వాత ఏప్రిల్ తర్వాత తిరుగు ప్రయాణాన్ని ప్రారంభిస్తాయి. మరోసారి భారతదేశం గుండా వెళుతూ ఆసియాకు తిరిగి వెళ్తాయి.

**ఇండియా హాల్ట్ స్పాట్..**

భారతదేశంలో ముఖ్యంగా ఈశాన్య రాష్ట్రాలైన నాగాలాండ్ ,మణిపూర్ లలో ఈ వలస పక్షులు బస చేస్తాయి. ఈ ప్రాంతాలు ఫాల్కన్లు విశ్రాంతి తీసుకోవడానికి ,ఆహారం తీసుకోవడానికి స్టాప్ఓవర్ పాయింట్లు అన్నమాట. ఫాల్కన్లు సముద్రంపై దాదాపు 3 వేల కిలోమీటర్లు ప్రయాణం చేస్తాయి. ఆ సమయంలో తగిన శక్తికి ఆహారం కావాలి.. అవి భారత్ లోనే ఈ ఆహారాన్ని సమకూర్చుకుంటాయి.

ఫాల్కన్లను ఎలా ట్రాక్ చేస్తారంటే..

2024నవంబర్ లో రెండు ఫాల్కన్ పక్షులకు ఉపగ్రహ ట్రాన్స్మిటర్లు అమర్చి విడిచిపెట్టారు. ఈ పక్షులకు - చియులువాన్2,గ్వాంగ్రామ్ అని పేరు పెట్టారు. వలస పక్షులు విడిది సమయంలో చేరుకునే మణిపూర్‌లోని స్థానిక గ్రామాల పేర్లు ఇవి. అప్పటినుంచి ఈ ఫాల్కన్ పక్షులను పరిశోధకులు పరిశీలిస్తున్నారు.

గత నవంబర్‌లో మణిపూర్‌లో రేడియో ట్యాగ్ చేయబడిన అమూర్ ఫాల్కన్ దక్షిణ ఆఫ్రికాలో 114 రోజులు గడిపిన తర్వాత సైబీరియాకు తిరిగి వలస వెళ్లడం ప్రారంభించిందని శాస్త్రవేత్తలు నిర్ధారించారు. ప్రస్తుతం చియులువాన్2 అనే మగ ఫాల్కన్ ఏప్రిల్ 8, 2025న బోట్స్వానా నుంచి తిరుగు ప్రయాణాన్ని ప్రారంభించింది. ఏప్రిల్ మధ్య నాటికి అది దాదాపు 3వేల కిలోమీటర్లు ప్రయాణించి సోమాలియాకు చేరుకుంది. రాబోయే పది రోజుల్లో అది అరేబియా సముద్రం దాటి భారతదేశంలోకి ప్రవేశిస్తుందని భావిస్తున్నారు.

# హైదరాబాద్ లో ఈడీ సోదాలు

**హైదరాబాద్ పెన్ పవర్:**

తెలంగాణ రాష్ట్రంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (%జుణ%) అధికారులు బుధవారం తెల్లవారుజాము నుండి విస్తృతంగా సోదాలు నిర్వహిస్తున్నారు. హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో సురానా ఇండస్ట్రీస్‌తో పాటు దాని అనుబంధ సంస్థ అయిన సాయి సూర్య డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్‌లపై ఈ తనిఖీలు కొనసాగుతున్నాయి. సురానా గ్రూప్‌తో సాయి సూర్య డెవలపర్స్ సన్నిహితంగా పనిచేస్తున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో.. ఈడీ అధికారులు నగరంలోని కీలక ప్రాంతాలైన సికింద్రాబాద్, బోయిన్‌పల్లి మరియు జూబ్లీహిల్స్‌లో ఏకకాలంలో తనిఖీలు చేపట్టారు.విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం.. ఈ సోదాలు సురానా గ్రూప్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ల నివాసాలతో పాటు సాయి సూర్య డెవలపర్స్ కంపెనీ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ల ఇళ్లలో కూడా కొనసాగుతున్నాయి. ఈడీ ప్రత్యేక బృందాలు.. ముఖ్యంగా చెన్నై నుండి వచ్చిన అధికారులు ఈ సోదాల్లో పాల్గొంటున్నట్లు తెలుస్తోంది. ప్రాథమిక సమాచారం ప్రకారం..

సురానా గ్రూప్ చెన్నైలోని ఒక ప్రముఖ బ్యాంకు నుండి వేల కోట్ల రూపాయల రుణాన్ని పొందింది.అయితే.. తీసుకున్న రుణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైన కారణంగా ఇప్పటికే సురానా గ్రూప్‌పై సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ) కేసు నమోదు చేసింది. తాజాగా.. ఈడీ అధికారులు ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన మరింత లోతైన దర్యాప్తులో భాగంగా ఈ సోదాలు జరుపుతున్నట్లు సమాచారం అందుతోంది. ఈ సోదాలకు సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా అధికారికంగా వెల్లడి కావాల్సి ఉంది. ఈడీ అధికారులు త్వరలో దీనిపై మరింత సమాచారం అందించే అవకాశం ఉంది. ఈ దాడులు హైదరాబాద్ యొక్క వ్యాపార వర్గాల్లో తీవ్ర కలకలం సృష్టించాయి.రూపిరెడ్డి లక్ష్మి.. ఈవిడను చూస్తే రైతేరాజు కాదు రైతే రాణి అనాల్సిందే!మరోవైపు.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గొర్రెల పంపిణీ పథకంలో భారీ ఎత్తున అవకతవకలు జరిగాయని ఆరోపణలు రావడంతో.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సమగ్ర విచారణకు ఆదేశించింది. ఈ మేరకు అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు ఇప్పటికే విచారణ ప్రారంభించారు. పలు ఆధారాలు సేకరిస్తున్నారు. అయితే.. ఈ పథకంలో దాదాపు రూ. 700 కోట్ల మేర అక్రమ లావాదేవీలు జరిగాయని ప్రాథమికంగా తేలడంతో.. ఈ వ్యవహారంలో మరింత లోతుగా దర్యాప్తు చేసేందుకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కూడా రంగంలోకి దిగింది.

## తూలి కిందపడ్డ సూళ్లూరుపేట ఎమ్మెల్యే విజయశ్రీ: స్వల్ప గాయాలు

**శ్రీకాళహస్తి పెన్ పవర్:**సూళ్లూరుపేట ఎమ్మెల్యే విజయశ్రీ తూలి కిందపడ్డారు. ఘటనలో ఆమెకు స్వల్ప గాయాలు అయ్యాయి. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే ఇంట్లో ఘటన జరిగింది. మాజీ మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి జయంతి వేడుకల్లో పాల్గొనేందుకు విజయశ్రీ వెళ్లారు. కారుదిగి ఇంట్లోకి వెళ్తున్న క్రమంలో ప్రధాన గడప వద్ద తూలి కింద పడిపోయారు. ముఖం నేలకు కొట్టుకుని స్వల్ప గాయాలయ్యాయి.

## ఇన్ఫినిటీ మాల్ లో గేమ్ ఆన్ ప్లే జోన్ ప్రారంభం

**హాజరైన దర్శకుడు రామ్ గోపాల్ వర్మ, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ**

**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 16 : పెన్ పవర్:**చిన్నారుల ఆటవిడుపు కోసం విభిన్న రకాల, వినోద భరితాన్ని పంచే ఆటలతో ఏర్పాటు చేసిన గేమ్ ఆన్ ప్లే ఏరియాను ప్రముఖ దర్శకుడు రామ్ గోపాల్ వర్మ ముఖ్యఅతిథిగా హాజరై, స్థానిక ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, నిర్మాత రాక్ లైన్ వెంకటేష్, కార్పొరేటర్ ఉప్పల పాటి శ్రీకాంత్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... వేసవి సెలవుల్లో పిల్లలకు ప్రత్యేక వినోదాన్ని అందించేందుకు గేమ్ ఆన్ ప్లే జోన్ ను చందానగర్ లో ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. తక్కువ ఛార్జీలతో అన్ని వర్గాల వారికి అందుబాటులో ఉండేలా ప్లే జోన్ ను కొనసాగించాల్సిందిగా నిర్వాహకులను కోరారు. అనంతరం నిర్వాహకులు అభిలాష్, శ్రావ్యలు మాట్లాడుతూ.. చిన్న, పెద్ద వయస్సుతో సంబంధం లేకుండా అందరూ సందడిగా గేమ్స్ ఆడుకునేందుకు వీలుంది. వర్చువల్ గేమ్స్, బౌలింగ్, సాఫ్ట్ ప్లే, క్రికెట్, హ్యూమన్ క్లా, కార్నివాల్ గేమ్స్, డాషింగ్ కార్స్ గేమ్స్ అందుబాటులో ఉన్నాయి. వీటితోపాటు పుట్టినరోజు వేడుకలు, రుచికరమైన భోజనం అందుబాటులో ఉంటాయి. ఈ కార్యక్రమంలో గేమ్ ఆన్ నిర్వాహకులు, డైరెక్టర్ బాబీ, నటులు సామ్రాట్, రోల్ రైడా, గాయత్రి భార్గవి, జనార్దన్ మహర్షి, తదితరులు పాల్గొన్నారు.

## వక్ బోర్డు సవరణ చట్టాన్ని రద్దు చేయాలి

**కారంపూడి లో ముస్లిం లు శాంతి ర్యాలీ**

**తహసిల్దార్ వెంకటేశ్వర్లు నాయక్ వినతి పత్రం**

**కారంపూడి, పెన్ పవర్:**వక్ బోర్డ్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలని కోరుతూ పల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గం కారంపూడి మండల కేంద్రంలో ముస్లిం సోదరులు శాంతియుత ర్యాలీ నిర్వహించారు. అనంతరం ముస్లిం సోదరులు కారంపూడి తాహశీల్దార్ కార్యాలయనికి ర్యాలీగా వెళ్లి తాహశీల్దార్ వెంకటేశ్వర్లు నాయక్ కు వినతి పత్రం అందజేశారు.

## ఉచ్చులో చిక్కిన చిరుత

## చిరుతను చూసేందుకు ఎగబడ్డ జనం

**మదనపల్లె: పెన్ పవర్:**అన్నమయ్య జిల్లా మదనపల్లె మండలం, పొన్నూటి పాలెం వద్ద రైతులు వన్య ప్రాణుల నుంచి పంట రక్షణకు పొలాల చుట్టూ అమర్చిన ఉచ్చులో మంగళవారం రాత్రి ఓ చిరుత పులి చిక్కుకుంది. ఉదయాన్నే గమనించిన రైతులు వెంటనే అటవీశాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు. గ్రామానికి సమీపంలోకి చిరుత అడవి పందుల ఉచ్చులో చిక్కుకోవడంతో చూడడానికి చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున ఎగబపడ్డారు. చిరుత కాపాడేందుకు అధికారులు ఘటన స్థలానికి చేరారు

## ఏపి రాజ్యసభ ఎంపీ స్థానం ఉప ఎన్నికకు షెడ్యూల్ విడుదల

హైదరాబాద్ పెన్ పవర్: ఏపీలో ఖాళీగా ఉన్న ఒక రాజ్యసభ ఎంపీ స్థానానికి ఉప ఎన్నికకు కేంద్ర ఎన్నికల సంఘం మంగళవారం షెడ్యూల్ విడుదల చేసింది. వైఎస్సార్సీపీ రాజ్యసభ సభ్యుడు వి.విజయసాయిరెడ్డి రాజీనామా చేయడంతో ఖాళీగా ఉన్న ఈ స్థానానికి ఉప ఎన్నిక నిర్వహించనున్నట్లు ఈసీ పేర్కొంది. ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకారం.. ఈ నెల 22న నోటిఫికేషన్ జారీ చేస్తారు. 29 వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. 30న నామినేషన్ల పరిశీలన ఉంటుంది. మే 2 వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఇచ్చారు. మే 9న ఉదయం 9 నుంచి సాయంత్రం 4గంటల వరకు పోలింగ్ ఉంటుంది. అదేరోజు సాయంత్రం 5 గంటల నుంచి ఓట్లు లెక్కిస్తారు. 13వ తేదీలోపు ఈఎన్నికల ప్రక్రియ పూర్తికానుంది.

## ప్రభుత్వ పాఠశాలలో పిల్లల పై విష ప్రయోగయత్నం..

తప్పిన పెను ప్రమాదం

హైదరాబాద్ పెన్ పవర్: ఇచ్చోడ మండలం ధరంపూరి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పిల్లల పై విష ప్రయోగయత్నం కలకలం రేపింది.. విద్యార్థులు త్రాగే నీరు ట్యాంకులో విషం కలిపి, మధ్యాహ్న భోజనపు వంట సామాగ్రికు పురుగుల మందును గుర్తు తెలియని దుండగులు పూసారు.పురుగుల మందు వాసన రావడం మరియు పురుగుల మందు డబ్బా పాఠశాల ఆవరణలో పడి ఉండడంతో అప్రమత్తమైన ప్రధానోపాధ్యాయురాలు పిల్లలను త్రాగు నీరు నల్లాల వైపు వెళ్లనివ్వకపోవడం, మధ్యాహ్న భోజనం వండకపోవడంతో తప్పిన పెను ప్రమాదం విష ప్రయోగం నుండి 30 మంది విద్యార్థులు క్షేమంగా బయట పడడంతో ఊపిరి పీల్చుకున్న తల్లిదండ్రులు, గ్రామస్థులు పాఠశాల ప్రధానపోధ్యాయురాలు పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విషం ఎవరు కలిపారు అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## 16 వ ఆర్థిక సంఘానికి స్వాగతం పలికిన సీఎం చంద్రబాబు

హైదరాబాద్ పెన్ పవర్:రాష్ట్ర పర్యటనకు వచ్చిన 16వ ఆర్థిక సంఘానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సచివాలయం మొదటి బ్లాక్ వద్ద స్వయంగా స్వాగతం పలికారు. సచివాలయం మొదటి బ్లాక్ లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ ను ఆర్థిక సంఘం ప్రతినిధులకు ముఖ్యమంత్రి వివరించారు. రాజధాని అమరావతి నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు, పోలవరం – బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు వంటి అంశాలపై ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసారు. రాజధాని విషయంలో రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనలు వివరిస్తూ వీడియో ప్రదర్శించి ఆర్థిక సంఘం బృందానికి సీఎం వివరించారు. కేంద్రం నుంచి రావాల్సిన నిధులు, అందాల్సిన ప్రత్యేక సాయం వంటి అంశాలపై ఫైనాన్స్ కమిషన్ బృందానికి ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాలు, స్వర్ణాంధ్ర విజన్ 2047, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు, పెట్టుబడులకు ఉన్న అనుకూలతలు, రాష్ట్ర ప్రభుత్వ పాలసీలు వివరించారు. విభజన అనంతరం రాష్ట్రం ఎదుర్కొన్న ఆర్థిక కష్టాలు, తదనంతర పరిణామాలను కూడా వివరించారు. గత 5 ఏళ్ల కాలంలో ఆర్థికంగా జరిగిన విధ్వంసం కారణంగా నేడు ఎదుర్కొంటున్న సవాళ్ల నేపథ్యంలో కేంద్రం అదనపు సాయం చేయాలని కోరారు. కేంద్రం తగు విధంగా కేటాయింపులు చేసేలా ప్రతిపాదనలు ఇవ్వాలని 16వ ఆర్థిక సంఘాన్ని కోరారు.

# టోక్యోకు చేరుకున్న రేవంత్, శ్రీధర్ బాబు



హైదరాబాద్ పెన్ పవర్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రానికి పెట్టబడులను ఆహ్వానించేందుకు జపాన్‌లో పర్యటిస్తున్నారు. రేవంత్ నేతృత్వంలోని తెలంగాణ ప్రతినిధుల బృందం జపాన్‌లోని టోక్యో, మౌంట్ ఫ్యూజీ, ఒసాకా, హిరోషిమా తదితర నగరాల్లో పర్యటించనుంది. ఏప్రిల్ 16 నుంచి 22 వ తేదీ వరకు ఈ పర్యటన కొనసాగుతుంది. రేవంత్ వెంట పరిశ్రమలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, స్పెషల్ సెక్రటరీ జయేశ్ రంజన్ ఉన్నారు. గతంలో దావోస్ ఆర్థిక సదస్సులో పాల్గొని రేవంత్ రెడ్డి, శ్రీధర్ బాబు తెలంగాణకు పెట్టుబడులు తీసుకొచ్చారు.

తెలంగాణకు పెట్టుబడులను ఆకర్షించడం, పారిశ్రామిక సాంకేతిక రంగాల్లో సహకారం కోరడం ప్రధాన ఉద్దేశంగా రేవంత్ రెడ్డి టీం జపాన్ పర్యటనకు వెళ్లనుంది. సీఎం నేతృత్వంలోని ప్రతినిధి బృందం వారం రోజులపాటు జపాన్ లోని ప్రముఖ సంస్థల సీఈవోలు, ప్రతినిధులతో చర్చలు జరుపుతుంది. ఈ క్రమంలో సీఎం రేవంత్ రెడ్డి 'ఒసాకా వరల్డ్ ఎక్స్‌పో –2025' లో తెలంగాణ పెవిలియన్‌ను ప్రారంభిస్తారని అధికారులు తెలిపారు. తెలంగాణ సీఎం రేవంత్, ఆయన టీమ్ బుధవారం నాడు టోక్యో చేరుకుంటారు. సీఎం రేవంత్ రెడ్డి టీం బుధవారం నాడు టోక్యో చేరుకోనుంది. అక్కడ భారత రాయబారి ఆతిథ్య సమావేశంలో రేవంత్ పాల్గొనున్నారు. ఏప్రిల్ 17న ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు జపాన్ ఇంటర్నేషనల్ కోఆపరేషన్ ఏజెన్సీ, సోనీ గ్రూప్, జపాన్ ఎక్స్‌టర్నల్ ట్రేడ్ కార్పొరేషన్, జపాన్ బయో ఇండస్ట్రీ అసోసియేషన్ సంస్థల అధినేతలు, ప్రతినిధులుతో సమావేశం కానున్నారు. గురువారం సాయంత్రం సీఎం రేవంత్ తోషిబా ఫ్యాక్టరీని సందర్శిస్తారు. వారితో మాట్లాడి కంపెనీ తీరు, లాభాలు, మార్కెటింగ్ వివరాలు అడిగి తెలుసుకోనున్నారు. ఈ 18న టోక్యోలో గాంధీ విగ్రహానికి సీఎం రేవంత్‌రెడ్డి పుష్పాంజలి ఘటిస్తారు. టోక్యో గవర్నర్‌తో సమావేశం అవుతారు. అనంతరం భారత ఎంబసీ ఆధ్వర్యంలో పారిశ్రామికవేత్తలతో నిర్వహించే భేటీలో రేవంత్ రెడ్డి, టీం పాల్గొంటుంది. ప్రముఖ కంపెనీలైన టొయోటా, తోషిబా, ఐసిన్, ఎన్టీటీల సీఈవోలతో వేర్వేరుగా సమావేశం కానున్నారు. జపాన్ ఓవర్సీస్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ కార్పొ రేషన్ ప్రతినిధులతో సమావేశమై చర్చలు జరుపుతారు.జపాన్ పర్యటనలో భాగంగా సుమిదా రివర్ ఫ్రంట్‌ను రేవంత్ రెడ్డి సందర్శిస్తారు. ఏప్రిల్ 19న టోక్యో నుంచి మౌంట్ ఫుజి, అరకురయామా పార్క్‌ల సందర్శనకు వెళ్లనున్నారు. ఏప్రిల్ 20వ తేదీన కిటాక్యూషు సిటీకి వెళ్లి అక్కడి మేయర్‌తో భేటీ అయి ఎకో టౌన్ ప్రాజెక్టుపై చర్చిస్తారు. ఎన్విరాన్‌మెంట్ మ్యూజియం, మురసాకి రివర్ మ్యూజియం, ఎకో టౌన్ సెంటర్‌ను ఆయన సందర్శిస్తారు. ఏప్రిల్ 21న సీఎం రేవంత్ రెడ్డి టీం ఒసాకా చేరుకుంటుంది. యుమెషిమాలో వరల్డ్ ఎక్స్‌పోలో తెలంగాణ పెవి లియన్‌ను రేవంత్ రెడ్డి ప్రారంభించి బిజినెస్ రౌండ్‌టేబుల్ సమావేశంలో పాల్గొంటారని అధికారులు తెలిపారు. ఒసాకా రివర్ ఫ్రంట్‌ను సైతం సందర్శించనున్నారు. అక్కడి నుంచి ఏప్రిల్ 22న హిరోషిమా చేరుకుని పీస్ మెమోరియల్‌ను సందర్శించి గాంధీ విగ్రహానికి రేవంత్ రెడ్డి పుష్పాంజలి ఘటిస్తారు. హిరోషిమా వైస్ గవర్నర్, అసెంబ్లీ చైర్మన్, తదితర నేతలు వరుసగా భేటీలలో పాల్గొనున్నారు. హిరోషిమా జపాన్, ఇండియా చాప్టర్‌తో బిజినెస్ లంచ్‌లో తెలంగాణ ప్రతినిధుల బృందం పాల్గొంటుంది. హిరోషిమా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీతో పాటు మజ్దా మోటార్స్ ఫ్యాక్టరీని సీఎం రేవంత్ రెడ్డి సందర్శిస్తారు. జపాన్ పర్యటన ముగించుకుని ఒసాకా నుంచి భారత్‌కు బయలుదేరనున్నారు. ఏప్రిల్ 23న ఉదయం రేవంత్ రెడ్డి హైదరాబాద్‌కు చేరుకుంటారని షెడ్యూల్ చేశారు.

# డిజిటల్ అరెస్ట్ అంటూ మహిళని మోసం

హైదరాబాద్ పెన్ పవర్: డిజిటల్ అరెస్టు పేరుతో రోజురోజుకు మోసాలు పెరిగిపోతున్నాయి. నీ మీద డ్రగ్స్ కేసులు నమోదయ్యాయి, చీటింగ్ కేసులన్నాయి. ఈడీ, సీబీఐ కేసు నమోదయింది అంటూ ఏదో ఒక సాకు చెప్పి సైబర్ నేరగాళ్లు లక్షల నుంచి కోట్ల రూపాయలు కొట్టేస్తున్నారు. ఓ మహిళా ప్రొఫెసర్ ను డిజిటల్ అరెస్ట్ పేరుతో భయపెట్టి ఆమె వద్ద నుంచి ఏకంగా కోటి 60 లక్షల రూపాయలు కొట్టేశారు. హైదరాబాదులో జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. మల్కాజ్గిరికి చెందిన 78 ఏళ్ల రిటైర్డ్ మహిళ ప్రొఫెసర్ కు ఇటీవల వాట్సాప్ వీడియో కాల్ వచ్చింది. తాము ఢిల్లీ సైబర్ క్రైమ్ పోలీసులమని పరిచయం చేసుకున్న సైబర్ నేరగాళ్లు.. మనీలాండరింగ్ అభియోగాలతో నీమీద కేసు నమోదయింది అని చెప్పారు. తనకు అలాంటి వాటితో సంబంధం లేదని చెప్పినా వాళ్లు వినలేదు. ఈడీ కేసులో అనుమానితుల జాబితాలో మీ పేరు ఉంది, సిబిఐ అధికారులు మీకు ఫోన్ చేస్తారని చెప్పి ఫోన్ పెట్టేశారు. ఆ తర్వాత మరో వ్యక్తి మహిళా ప్రొఫెసర్ కు కాల్ చేసి, తను సీబీఐ అధికారిని పరిచయం చేసుకున్నాడు. ఇంటర్నేషనల్ మనీలాండరింగ్ లో ఈడీ కేసులో అనుమానితుల జాబితాలో మీ పేరు ఉందని త్వరలో పాస్‌పోర్టు రద్దు చేస్తాం. మీరు విదేశాలకు వెళ్లే అవకాశం ఉండదని రిటైర్డ్ మహిళా ప్రొఫెసర్ ను తను బెదిరించాడు. బ్యాంకు వివరాలు, ఆధార్, పాన్ కార్డు వివరాలు ఇస్తే లావాదేవీలు చెక్ చేసి.. సంబంధం లేదని తేలితే కేసు నుంచి పేరు కలిగిస్తామని చెప్పారు. వారి మాటలు నమ్మిన రిటైర్డ్ ప్రొఫెసర్ అన్ని వివరాలు ఇచ్చారు. తనకు కోటి రూపాయలు ఇస్తే పునర్నాధికారులతో మాట్లాడి ఎఫ్ఐఆర్ నుంచి ఆమె పేరు తొలగిస్తామని, లేకపోతే పాస్‌పోర్టు రద్దు అవుతుంది. అరెస్టు తప్పదని బెదిరించారు. తన బ్యాంకు ఖాతాలో ఉన్న కోటి రూపాయలను సైబర్ నేరగాడు చెప్పిన అకౌంట్ కు బదిలీ చేశారు. వరుస ఫోన్లో రావడంతో ఆమె ఇతరుల వద్ద 60 లక్షల రూపాయలు అప్పుగా తీసుకొని నెలరోజుల వ్యవధిలో ముట్టజెప్పారు.

ఇంత చేసినా తనమీద కేసుకొట్టి వేశారో లేదో.. వాళ్లు నిజంగా అధికారులేనా.. తాను మోసపోయానని గ్రహించి ఆమె సైబరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించారు. మనీ లాండరింగ్ కేసు నమోదయిందని బెదిరించి తన వద్ద నుంచి ఒక కోటి 60 లక్షల రూపాయలు సైబర్ నేరగాళ్లు వసూలు చేశారని ఫిర్యాదు చేశారు. సిబిఐ డబ్బు డిమాండ్ చేసిందని బయట ఎవరికి చెప్పకూడదని, లేకపోతే కేసు తీవ్రత పెరుగుతుందని బెదిరించినట్లు రిటైర్డ్ మహిళా ప్రొఫెసర్ తన ఫిర్యాదులో పేర్కొన్నారు.

# సైదాపూర్ మండల కేంద్రంలో కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్



**హైదరాబాద్ పెన్ పవర్:** కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు లక్షా 116 చొప్పున 60 మందికి చెక్కుల పంపిణీఅనంతర విశాల సహకార పరపతి సంఘం లి. సైదాపూర్ మండలం ఆధ్వర్యంలో సైదాపూర్ లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్.ఈ కార్యక్రమంలో పాల్గొన్న అడిషనల్ కలెక్టర్ లక్ష్మి కిరణ్, సైదాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంత సుధాకర్, విశాల సహకార పరపతి సంఘం మండల అధ్యక్షుడు కొత్త తిరుపతి రెడ్డి, ఆర్డీవో రమేష్ , ఇతర అధికారులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు.మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.

ఒకటో తేదీ పోతారం గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించాంఎక్కడైనా అవసరముంటే అదనంగా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఇస్తున్నాం.గత పంట కు సంబంధించిన సన్న వడ్లకు బోనస్ పెండింగ్ బిల్లులు లేవు ఎవరికైనా పేమెంట్ కాకపోతే జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకురండి

ఇప్పుడు కూడా సన్న వడ్లకు 500 బోనస్ ఇస్తున్నాం. ఎవరు బయట అమ్ముకోవద్దు

అవే వడ్లు సన్న బియ్యం రూపంలో మనకు వస్తున్నాయిదేశంలోనే మొదటిసారి తెలంగాణ ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేస్తుంది.

200 యూనిట్ల ఉచిత విద్యుత్,500 కి గ్యాస్ అందిస్తున్నాంరైతులకు రుణమాఫీ పూర్తి చేశాం.

168 కళ్యాణ లక్ష్మి చెక్కులు ఈ మండలానికి వచ్చాయిగురుకుల పిల్లలకు మెస్ చార్జీలు కాస్మొటిక్ చార్జీలు పెంచడం జరిగింది.

ధాన్యం కొనుగోలు లో ఎక్కడ అదనపు తూకం ఉండదురైతులకు ఏ కష్టం రాకుండా చర్యలు తీసుకుంటున్నాం సన్న బియ్యం పంపిణీ అద్భుతంగా జరిగింది.మా పైసలతో అంటున్న కేంద్ర ప్రభుత్వం మరి బీజేపీ పాలిత రాష్ట్రాల్లో సన్న బియ్యం ఎందుకు ఇవ్వడం లేదు

సన్న బియ్యం మీ ఇళ్లలోకి వచ్చి భోజనం చేస్తా.

నీళ్ల కొరత ఉంటే చెప్పండిధరణి స్థానంలో భూ భారతి చట్టం తెచ్చాంరెవెన్యూ పరమైన భూపంచాయతీ ఉండద్దు భూమి అంటే ఆత్మగౌరవం అలాంటి పంచాయతీ లు ఇక ఉండదుఎస్సీ వర్గీకరణ పై చారిత్రక నిర్ణయం తీసుకున్నాం దేశంలోనే మొదటిసారి చట్టం తెచ్చాం.బీసీ కుల గణన చేశాం రిజర్వేషన్ల పెంపు చట్టం తెచ్చాం.ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా జరుగుతుంది

ఇందులో రాజకీయ జోక్యం ఉండదు ఇళ్లు లేని పేదలకు ఇళ్లు మొదటి దశలో 3500 నియోజకవర్గంలో ఉంటుంది.

# రేవంత్ సర్కారును పడగొట్టేటందుకు సుపారి.?



**హైదరాబాద్ పెన్ పవర్:** ఆ మాటల వెనుక కేసీఆర్ ఉన్నారని విమర్శలు, ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు రియల్ ఎస్టేట్ వ్యాపారులు పారిశ్రామిక వేత్తలు డబ్బులు ఇచ్చేందుకు కూడా సిద్ధంగా ఉన్నారంటూ దుబ్బాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత కొత్త ప్రభాకర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు హాట్ టాపిక్?గా మారాయి. ప్రజాస్వామ్య బద్ధంగా ఓటింగ్ ప్రక్రియ ద్వారా ఎన్నికైన ఎమ్మెల్యేలను కొనుగోలు చేయడంపైనా ఆయన మాట్లాడారు. ఇప్పటి వరకు డబ్బుల అంశాన్ని ఎవరూ ప్రస్తావించలేదు. అయితే కొత్త ప్రభాకర్ రెడ్డి మాత్రం వ్యాపారులు డబ్బులిచ్చేందుకు సిద్ధంగా ఉన్నారంటూ వ్యాఖ్యలు చేయడం కలకలం రేపింది. ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు కాంగ్రెస్ ఎమ్మెల్యేలను కొనుగోలు చేసే కుట్ర జరుగుతోందా? అన్న చర్చ మొదలైంది.

**అప్పుడు జాతర ఇప్పుడు పాతర,**

ఫిరాయింపులను ప్రోత్సహించటంలో కేసీఆర్?కు ఘన చరిత్రే ఉంది. పదేండ్లు అధికారంలో ఉన్నపుడు టీడీపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన 25 మంది ఎమ్మెల్యేలు, 18 మంది ఎమ్మెల్సీలు, నలుగురు ఎంపీలను ప్రలోభాలకు గురిచేసి ఒత్తిడి పెట్టి ఏదో ఒక రూపంలో బీఆర్ఎస్?లోకి లాక్కున్నారన్న విషయం అందరికీ తెలిసిందే. తాము అధికారంలో ఉన్నపుడు ఎలాంటి పనులుచేసినా చట్టబద్ధమే, అంతా న్యాయబద్ధంగా చేసినట్లేనని, అదేపనిని తాము ప్రతిపక్షంలో ఉన్నపుడు అధికార పార్టీ చేస్తే రాజ్యాంగవిరుద్ధం, చట్టవ్యతిరేకం, ప్రజాస్వామ్యానికి పాతర అనే విషయాలు గుర్తుకొస్తాయనే విమర్శలున్నాయి. 10 మంది ఎమ్మెల్యేలు పార్టీ మారిన విషయంలో మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్ రావు చేస్తున్న వ్యాఖ్యలు ఇందుకు నిదర్శనంగా నిలుస్తున్నాయి. తమ పార్టీలో ప్రతిపక్ష ఎమ్మెల్యేలు చేరినప్పుడు జాతర చేసుకున్న గులాబీ నేతలు.. ఇప్పుడు ప్రజాస్వామ్యానికి పాతరంటూ గగ్గోలు పెడుతుండటం గమనార్హం.

**ఎమ్మెల్యేలను కొంటరా:**

కొత్త ప్రభాకర్ రెడ్డి వ్యాఖ్యల వెనుక కేసీఆర్ ఉన్నారన్న ఆరోపణలు కాంగ్రెస్ వైపు నుంచి వినిపిస్తున్నాయి. ప్రస్తుతం బీఆర్ఎస్ పార్టీకి ఉన్న ఎమ్మెల్యేల బలం కేవలం 28 మాత్రమే. అధికారంలోకి రావాలంటే ఇంకా 33 మంది ఎమ్మెల్యేలు కావాలి. ప్రభుత్వాన్ని పడగొట్టడం కాదు కదా.. కనీసం అవిశ్వాస తీర్మానం పెట్టడానికి సరిపోయేంత బలం కూడా లేదనేది నిష్టుర సత్యం. కానీ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, మంత్రులు పొంగులేటి, పొన్నం ప్రభాకర్, విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ మాత్రం ఈ వ్యాఖ్యల వెనుక కేసీఆర్ ఉన్నారనే అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. మొట్టమొదటి సారి డబ్బుల అంశం తెరపైకి రావడం కొత్త దుమారంగా మారింది.

# అఘోరీ శ్రీనివాస్‌పై సంచలన ఆరోపణలు

తనను పెళ్లి చేసుకున్నాడంటూ మహిళా కమిషన్‌కు ఫిర్యాదు.




**హైదరాబాద్ పెన్ పవర్:** తెలుగు రాష్ట్రాల్లో సంచలనంగా మారిన అఘోరీ శ్రీనివాస్?పై తెలంగాణ మహిళా కమిషన్‌కు ఫిర్యాదు అందింది. హైదరాబాద్ రాణిగంజ్ బుద్ధ భవన్‌లో ఉన్న మహిళా కమిషన్ కార్యాలయానికి వెళ్లిన కరీంనగర్?కు చెందిన ఓ మహిళ ఫిర్యాదు చేసింది. అఘోరీ శ్రీనివాస్ తనను పెళ్లి పేరుతో వాడుకుని వదిలేశాడంటూ కమిషన్ ఎదుట బాధితురాలు వాపోయింది. తన జీవితాన్ని నాశనం చేశాడని, వర్షిణి అనే మరో యువతిని వివాహం చేసుకున్నాడని ఫిర్యాదులో పేర్కొంది.

అమాయక మహిళల జీవితాలతో చెలగాటం ఆడుతున్న అఘోరీపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరింది. పెళ్లైన విషయం ఎవరికైనా చెప్తే చంపేస్తానని అఘోరీ బెదిరిస్తున్నాడని వాపోయింది. తనలాంటి మహిళలు చాలా మందిని అతను మోసం చేశాడని, అందరూ ధైర్యంగా బయటకు వచ్చి ఫిర్యాదు చేయాలని ఆమె కోరింది. తన వద్ద డబ్బులు తీసుకుని మానసికంగా హింసించాడని చెప్పింది. నగ్నపూజలు చేయిస్తానని చెప్పి నగదు తీసుకుని మోసం చేశాడని బాధితురాలు చెబుతోంది. కాగా, రూ.9.08 లక్షలు తీసుకుని మోసం చేశాడంటూ సదరు మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు సైబరాబాద్ మోకిలా పోలీసులు కేసు నమోదు చేశారు. 308, 301, 351, 352 బీఎన్ఎస్ సెక్షన్ల కింద కేసు పెట్టారు.

మరోవైపు వర్షిణి తల్లిదండ్రులు, అన్నలు మహిళా కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. వర్షిణీని అఘోరీ శ్రీనివాస్ నమ్మించి మోసం చేసి పెళ్లి చేసుకున్నాడని ఆరోపించారు. అతని చెర నుంచి తమ కుమార్తెను ఎలాగైనా కాపాడి అప్పగించాలని బాధితులు కోరారు. కాగా, ప్రస్తుతం మధ్యప్రదేశ్?లో అఘోరీ శ్రీనివాస్ ఉన్నట్లు పోలీసులు చెబుతున్నారు. ఏదేమైనా అతని ఆగడాలను అరికట్టాలని పలువురు తెలుగు రాష్ట్రాల ప్రజలు రెండు ప్రభుత్వాలను కోరుతున్నారు.

## చైనా దిగుమతి వస్తువులపై సుంకాన్ని 245 శాతానికి పెంచిన అమెరికా

**హైదరాబాద్ పెన్ పవర్:** డ్రాగన్ దేశం చైనాపై అగ్రరాజ్యం అమెరికా విరుచుకుపడింది. వాణిజ్య యుద్ధం నేపథ్యంలో మరోసారి పంజా విసిరింది. చైనా దిగుమతి వస్తువులపై సుంకాన్ని 245 శాతానికి అమెరికా పెంచేసింది. తమ వస్తువులపై ప్రతీకారంగా చైనా దిగుమతి సుంకాలు పెంచిన నేపథ్యంలో ఈ చర్యకు దిగినట్లు శ్వేతసౌధం వెల్లడించింది. అమెరికా ఫస్ట్ ట్రేడ్ పాలసీ విధానంలో భాగంగా .. ఇటీవల ట్రంప్ దిగుమతి సుంకాన్ని పెంచిన విషయం తెలిసిందే. చాలా వరకు దేశాలపై సుంకాన్ని ఆయన పెంచారు. కానీ చైనాపై మాత్రం ఆ పెంపు మరీ ఎక్కువగా ఉన్నది.అమెరికా దిగుమతి సుంకాన్ని పెంచిన నేపథ్యంలో.. రెండు రోజుల క్రితం చైనా కూడా కీలక నిర్ణయం తీసుకున్నది. అమెరికా సంస్థ బోయింగ్ ఉత్పత్తి చేస్తున్న విమానాలను ఖరీదు చేయవద్దు అని తమ దేశ ఎయిర్‌లైన్స్ సంస్థలకు చైనా ఆదేశించిన విషయం తెలిసిందే. బోయింగ్ సంస్థ నుంచి విడిభాగాలు కూడా కొనుగోలు చేయరాదు అని చైనా తమ దేశ ఎయిర్‌లైన్స్ సంస్థలకు చెప్పింది. ఈ ప్రకటన వెలుబడిన మరుసటి రోజే అమెరికా ప్రతీకార చర్యకు పాల్పడింది. చైనా నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై సుంకాన్ని 245 శాతానికి పెంచినట్లు వైట్‌హౌజ్ పేర్కొన్నది.

## నాణ్యమైన ధాన్యాన్ని సత్వరమే కొనుగోలు చేసి రైస్ మిల్లులకు తరలించాలి

**హైదరాబాద్ పెన్ పవర్:** కొనుగోలు కేంద్రాలకు వచ్చిన నాణ్యమైన ధాన్యాన్ని సత్వరమే కొనుగోలు చేసి రైస్ మిల్లులకు తరలించాలని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ మెట్ పల్లి పట్టణంలోని ఆత్మనగర్ మహిళా సమాఖ్య ఐకెపి సెంటర్ లో ఏర్పాటు చేసిన వారి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, మెట్ల చిట్టాపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పిఎసి ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ మాట్లాడుతూ భారత ఆహార సంస్థ నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలు వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని, కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యం తేమ శాతం రెగ్యులర్ గా చెక్ చేయాలని, తాలు లేకుండా ప్యాడీ క్లీనర్ ద్వారా శుభ్రం చేయాలని , నాణ్యత ప్రమాణాలు రాగానే ధాన్యాన్ని కొనుగోలు చేసి సంబంధిత రైస్ మిల్లులకు తరలించాలని ఎలక్ట్రికల్ తూకం ఎప్పటికప్పుడు చూడాలి కలెక్టర్ తెలిపారు.

ధాన్యం తరలింపు సమయంలో కొనుగోలు కేంద్రాల వద్ద హమాలీ వడగళ్ల పడుతాయి కాబట్టి తాటి పత్తర్లు అందుబాటులో తాగునీరు ఉండేలా చూడాలని.

ఎలాంటి సమస్యలు రాకుండా ముందస్తుగా ప్లానింగ్ చేసుకోవాలని కలెక్టర్ అధికారులు ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలకు అలాట్ చేసిన రైస్ మిల్లులకు మాత్రమే ధాన్యం తరలించాలని కలెక్టర్ సూచించారు. ధాన్యం తరలింపు అంశంలో రవాణా సమస్య రాకుండా అవసరమైన లారీలును కొనుగోలు కేంద్రాల వద్ద అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు . ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే ట్యాబ్ డాటా ఎంట్రీ చేయాలని కలెక్టర్ తెలిపారు.

ధాన్యం నాణ్యత ప్రమాణాలు పై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. గ్రేడే ఏ రకం ధాన్యానికి క్వింటాల్ 2320 రూపాయల, సాధారణ రకం ధాన్యానికి క్వింటాల్ 2300 రూపాయలు ఉంటుందని అన్నారు. కొనుగోలు కేంద్రాలకు రైతులు ధాన్యం తీసుకువచ్చిన సీరియల్ నెంబర్ ప్రకారం నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేపట్టాలని అన్నారు.

జిల్లా కలెక్టర్ వెంట మెట్ పల్లి ఆర్డీవో శ్రీనివాస్,డిఆర్డిఓ పిడి రఘువరన్, జిల్లా కో కోపరేటివ్ డిసిఓ.మనోజ్ కుమార్,ఎంపీడీవో,ఎమ్మార్వో లు సివిల్ సప్లై అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**హైదరాబాద్ పెన్ పవర్:** హుజురాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీలో తుమ్మనపల్లి గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించారు. తూకం యంత్రాలు, తేమ యంత్రాలు పనితీరును పరిశీలించారు. కల్లాల వద్ద సన్నాలు, దొడ్డు రకం ధాన్యాలను వేరు వేరుగా ఏర్పాటు చేయాలని సూచించారు. సేకరించిన వివరాలను, మిల్లింగ్ కు పంపే ధాన్యం వివరాలకు సంబంధించిన రిజిస్టర్లు పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. నిర్దిష్ట తేమ శాతానికి రాగానే ధాన్యం కొనుగోలు చేయాలని, సేకరించిన ధాన్యాన్ని వెనువెంటనే మిల్లులకు తరలించాలని ఆదేశించారు. కట్టింగు, కోతలు లేకుండా కొనుగోళ్లు జరపాలని అన్నారు. అకాల వర్షాల వల్ల ధాన్యం తడవకుండా తార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. 48 గంటల్లోగా రైతులకు ధాన్యం వచ్చేలా ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు. కేంద్రాల వద్ద మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసి కొనుగోలు కేంద్రాలకు వచ్చే మహిళలకు, ఉపాధి హామీ కూలీలకు 'ఆరోగ్య మహిళ' ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని మెడికల్ సిబ్బందికి సూచించారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయి, తహసీల్దార్ కనకయ్య, ఎంపిడిఓ సునీత, మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, ఏఈఓ సౌమ్య ఉన్నారు.

# ఎంపీహెచ్ఏ నియామాక ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలి

## ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ కు హెల్త్ ఉద్యోగుల వినతి

**హైదరాబాద్ పెన్ పవర్:** ఎం పీ హెచ్ ఏ (మహిళా) రెగ్యులర్ రిక్రూట్మెంట్ లో జరిగిన వ్రాత పరీక్ష అనంతరం జరుగాల్సిన నియామాక ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలనీ తెలంగాణ వైద్య, ప్రజారోగ్య ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కర్ణాటి సాయిరెడ్డి, గాండ్ల మధురిమలు ప్రభుత్వాన్ని కోరారు.

తెలంగాణ మెడికల్, పబ్లిక్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ హెచ్ -1 రాష్ట్ర అధ్యక్షులు కర్నాటి సాయి రెడ్డి ఆధ్వర్యంలో కాంట్రాక్ట్ ఉద్యోగుల రెగ్యులర్ రిక్రూట్ మెంట్ విషయమై ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ ఆర్. వి కర్ణన్, ఎం హెచ్ ఎస్ ఆర్ బీ బోర్డ్ చైర్మన్ గోపీకాంత్ రెడ్డి లను కల్సి పలు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశామని రాష్ట్ర మహిళా ఏఎన్ఎం ల సంఘం నాయకురాలు గాండ్ల మధురిమా తెలిపారు.

ఈ సందర్భంగా మధురిమా మాట్లాడుతూ గత డిసెంబర్ లో జరిగిన వ్రాత పరీక్ష ఫలితాల విషయంలో ప్రభుత్వం పలు అంశాలను పరిశీలించలన్నారు. 2018 రిక్రూట్మెంట్ లో రెగ్యులర్ అయి న 150 మంది మళ్ళీ పరీక్ష రాసిన వారికీ ప్రభుత్వం వేయిటెజ్ మార్కులు నిలిపివేయాలన్నారు.

గత నవంబర్ నెలలో వైద్య ఆరోగ్యశాఖా మంత్రి కాంట్రాక్ట్ ఏఎన్ ఎం లతో జరిగిన సమావేశం లో ఇచ్చిన మాట ప్రకారం కొత్త గా శాంక్షన్ ఇస్తామన్న 332 పోస్టులకు ఆర్థిక శాఖ నుంచి పర్మిషన్ తెప్పించాలనీ కోరారు. నియామాక ప్రక్రియ పూర్తి చేసేనాటికి ఖాళీలన్నీ ఇదే రిక్రూట్మెంట్ ద్వారా భర్తీ చేయాలనీ కమిషనర్ దృష్టికి తీసుకొచ్చామని మధురిమ అన్నారు. సాధ్యమైనంత త్వరితగతిన నియామక ప్రక్రియ పూర్తిచేయాలని ఆమే ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ కు విజ్ఞప్తి చేశామనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజశేఖర్, మధురిమ, శైలజ, రాజశ్రీ, చిలకమ్మ,లక్ష్మి కాంత, కవిత,విజయ, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు

# పరిపాలనలో విఫలమవుతోన్న రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం

**ఎమ్మెల్యేలు కూడా విశ్వాసం కోల్పోయిన దుస్థితి**

**ఢిల్లీ దోస్తీ.. చెన్నై చెలిమి.. నామ్ కే వాస్తే.. గల్లీలో కుస్తీ**

**బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్**



**హైదరాబాద్ పెన్ పవర్:**
బీతెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలనలో విఫలమవుతోందని, సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంపై కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కూడా విశ్వాసం కోల్పోయిన దుస్థితి ఏర్పడిందని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ విమర్శించారు. బుధవారం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో మాట్లాడుతూ సీఎల్పీ సమావేశంలో ముఖ్యమంత్రి స్వయంగా చేసిన వ్యాఖ్యల ద్వారా ఆయన నిరాశ, నిస్పృహ స్పష్టంగా ప్రతిఫలించిందని తెలిపారు. కేబినెట్లో సమిష్టి బాధ్యత లేకుండా ఒక్కో మంత్రి ఒక్కో మాట మాట్లాడడం, ముఖ్యమంత్రి తన అధికార పరిధిలోని నిర్ణయాలను కూడా అధిష్టానంపై నెట్టేసే తీరుతో వ్యవహరించడం, ఈ ప్రభుత్వం గందరగోళంలో, సంక్షోభంలో ఉన్నదన్న భావనకు బలం చేకూర్చుతోందని వివరించారు. రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి దివాళా స్థితికి చేరుకోవడమే కాదు, శాంతిభద్రతలు, సంక్షేమం, పరిపాలన అన్నీ తీవ్రంగా దెబ్బతిన్నాయనడానికి.. తాజా రాజకీయ పరిణామాలు స్పష్టం చేస్తున్నాయని ఆయన పేర్కొన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా తన పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు క్షేత్రస్థాయిలో పనిచేయడం లేదని, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం లేదని, ప్రభుత్వ పనుల పట్ల ఆసక్తి లేకుండా ఉన్నారని, అలాగే విపక్షాల విమర్శలకు తగిన సమాధానం ఇవ్వడం లేదని పేర్కొనడమంటే.. సీఎల్పీపై ఆయనకు ఉన్న అవిశ్వాసాన్ని స్పష్టంగా సూచిస్తోందని ఎన్.వి.ఎస్.ఎస్. ఎద్దేవా చేశారు. ఒక పార్టీ నేతగా మాత్రమే కాకుండా ముఖ్యమంత్రిగా కూడా తన నాయకత్వం పట్ల ఉన్న అనిశ్చితిని ఆయన మాటల ద్వారానే బయటపెట్టారన్నారు. కేబినెట్ అనేది "సమిష్టి బాధ్యత" పనిచేయాల్సిన వ్యవస్థ. కానీ ప్రస్తుతం ప్రభుత్వంలో ఆ సమిష్టి బాధ్యత అనేది కనిపించడం లేదని ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ విమర్శించారు. ముఖ్యంగా హెచ్‌సీయూ (%ఎజఖ%)కు సంబంధించిన వ్యవహారంలో ఇది స్పష్టంగా కనపడిందని ప్రభాకర్ వెల్లడించారు. పార్టీ పేరు, ప్రతిష్టల కోసం బ్రహ్మాండంగా రైతుబంధుకు సంబంధించిన కార్యక్రమాన్ని అమలు చేశామని ఒకో మంత్రి, ఒకో సందర్భంలో, ఒక్కో రీతిలో మాట్లాడుతున్నారని.. దీని ఆధారంగా కూడా కేబినెట్లో కలెక్టివ్ రెస్పాన్సిబిలిటీ లేదని స్పష్టమవుతోందని విమర్శలు గుప్పించారు. తెలంగాణ రాష్ట్రం గందరగోళంలో ఉందని, ఆర్థిక సంక్షోభంతో కొట్టుమిట్టాడుతోందని చెబుతూనే... బీర్లు అమ్మాలి, భూములు అమ్మాలి, ఏఐ ద్వారా బూమ్ క్రియేట్ చేయాలి %-% అప్పుడే ప్రభుత్వ ఖజానా నిండేలా ఉందని కనిపిస్తోందని కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ, వైఫల్య పాలనను ఎండగట్టారు.ఇక మంత్రివర్గ విస్తరణ విషయమై ముఖ్యమంత్రి %-% "అధిష్టానమే చూస్తోంది" అంటున్నారు. పీసీసీ నియామకాలు, కార్యవర్గ సభ్యుల ఎంపికతో పాటు, రాజకీయ, ప్రభుత్వ నియామకాలు కూడా అధిష్టానమే చూస్తోందని చెబుతున్నారు. ఇది రాజ్యాంగ సంక్షోభాన్ని, రాజకీయ సంక్షోభాన్ని సూచిస్తోంది.రాజ్యాంగంలోని వివిధ అధికరణల కింద తన విధిని నిర్వర్తించాల్సిన ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి వ్యవహరించాలి.. కానీ ఆ విధులు కూడా జరగనివ్వడం లేదంటే %-% ముమ్మాటికీ ఇది రాజ్యాంగ సంక్షోభమేనని ఎన్.వి.ఎస్.ఎస్. తేల్చిచెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికలు జరగకుండా ఉండడం, ఖజానా దివాళా తీయడం, భూమి అమ్మితేనే పైసలు వస్తాయని భావిస్తూ పాలనను నడిపేందుకు చూడటం %-% ఇవన్నీ ఆర్థిక సంక్షోభానికి నిదర్శనాలని వివరించారు. మరోవైపు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితి తీవ్రంగా దిగజారిందని ఆవేదన వ్యక్తం చేశారు. అత్యాచారాలు, ఆత్మహత్యల ఘటనలు రోజురోజుకూ పెరుగుతున్నాయన్నారు. సంక్షేమమే అసలు సంక్షోభంలో పడిపోయిందని.., ఏ పథకం అమలులోనూ నామమాత్రపు అమలుగానే కనపడుతోందని.. కేవలం పత్రికా ప్రకటనలు, ఆరంభశూరత్వానికే సరిపోతున్నాయని.. దీనిద్వారానే ప్రభుత్వ పనితీరు సంక్షోభంలో పడిపోయిందని స్పష్టమవుతోందని తేల్చిచెప్పారు. అందుకే ఈ అంశంపై గవర్నర్ ఖచ్చితంగా స్పందించాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఎన్.వి.ఎస్.ఎస్. అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.ముఖ్యమైన పాలనాపరమైన నిర్ణయాలు తీసుకోవాల్సిన విషయాలపై 'గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్' కమిటీని ఏర్పాటు చేయాలి. కానీ ప్రస్తుతం ఈ గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ కమిటీ %-% పవర్ కోసం ప్రయత్నిస్తూ, పవర్ కోసం ప్రాకులాడుతూ, పవర్ కోసమే కలిసి రాజకీయాలు చేస్తోందని విమర్శించారు. ఏఐసీసీ పరిశీలకురాలు మీనాక్షి నటరాజన్ ఒక రాజ్యాంగేతర శక్తిగా వ్యవహరిస్తున్నారని,. సమీక్షలు, అధికారిక సమీక్షలు, పార్టీ సమీక్షలు %-% ఇలా పలు సందర్భాల్లో ఆమె ప్రభుత్వం మీదే తప్పుబడినట్లుగా మాట్లాడారని గుర్తుచేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ప్రజలు అధికారంలోకి తీసుకువస్తే నడిపించాల్సింది ముఖ్యమంత్రే. కానీ నడుస్తున్నది ముఖ్యమంత్రి కాదు అని ప్రజలకు అర్థమవుతోందని తెలిపారు. ఢిల్లీ కనుసన్నల్లోనే రాష్ట్ర ప్రభుత్వం నడుస్తోందన్న అభిప్రాయం రోజురోజుకు బలపడుతోందని అభిప్రాయపడ్డారు.